క్లుప్తంగా

పనులకు శంకుస్థాపన



జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఈఓ బాలునాయక్

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని ఎంఈఓ బి.బాలునాయక్ కోరారు. జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆ పాఠశాలకు చెందిన 1965–66 పదో తరగతి బ్యాచ్ విద్యార్థి, చిత్తలూరి వాసి దశరథరామయ్యశర్మ స్వచ్ఛందంగా సుమారు రూ.3లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన వేదిక, టాయిలెట్ల నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి దశరథరామయ్యశర్మను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఎస్ హెచ్‌ఎం సాటిక సుధాకర్, పూర్వ విద్యార్థులు కుంభం రామ్మూర్తి, గొల్ల బోయిన అక్కులు, దాసరి సోమయ్య, నర్సింగ కృష్ణమూర్తి, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, కూర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.50,116 విరాళం

మద్దిరాల : కుక్కడం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మద్దెల సోమయ్య జ్ఞాపకార్థం అతడి కుమారులు మద్దెల మధు, మద్దెల సతీష్, మద్దెల ప్రతాప్‌లు రూ.50,116 విరాళం ప్రకటించారు. ఆ నగదును మంగళవారం ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బొమ్మెర వెంకన్న, మద్దెల కాశీం, చామకూరి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

అర్వపల్లి : మండల పరిధిలోని సూర్యానాయక్ తండాలో మంగళవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 130 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. పశువులకు తప్పనిసరిగా ఈ టీకాలను వేయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్, సిబ్బంది యాకయ్య, యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శివకుమార్

దురాజ్‌పల్లి : ఆత్మకూర్ (ఎస్) మండలం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన పిడమర్తి నాగార్జునతోపాటు ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ వారికి ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రమేష్, మాస్‌లైన్ డివిజన్ నాయకులు సయ్యద్, పిడమర్తి లింగన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి



మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ అవిలయ్య

అర్వపల్లి : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కార్యకర్తలు భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కొర్రపిడత అవిలయ్య కోరారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం సోమవారం రాత్రి పర్సాయపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు సమష్టి కృషితో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో కుంభం సోమయ్య, బొడ్డు సత్తయ్య, మరిపల్లి సైదులు, కుంభం వెంకన్న, జెట్టి సుదర్శన్, ఎస్‌కె.యాకూబ్, పుప్పాల శ్రీకాంత్, నిమ్మన గోటి సురేష్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌కు సన్మానం

చిలుకూరు : మండల కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయ నూతన చైర్మన్‌గా ఎన్నికైన కొడారు వెంకటేశ్వర్లును మంగళవారం పలువురు నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కాగా, ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రజనీకాంత్‌ఆచార్యులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



కలెక్టరేట్‌లో ఏఓకు వినతిపత్రం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సూర్యాపేట : పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం, క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. అన్నదాతకు అండగా బీఆర్‌ఎస్ ఉద్యమ బాట పేరుతో మంగళవారం కలెక్టరేట్‌లో నిరసన తెలిపి కలెక్టరేట్ ఏఓ సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నీరు, విద్యుత్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని చెప్పారు. ప్రభుత్వ అలసత్వం వల్ల జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఎంపీపీలు నెమ్మాది భిక్షం, మర్ల చంద్రారెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, సింగిల్ విండో చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులుగౌడ్, తూడి నరసింహారావు, బత్తుల ప్రసాద్, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, యాదగిరి ముదిరాజ్, ఎలక వినోద్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని మాజీ ఎంపీపీ, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు రౌతు నర్సింహారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ మండల నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూలకంటి సుధాకర్ రెడ్డి, నాగునాయక్, నగేష్, రాములు, కోటేష్, హరిష్, దిలీప్, భిక్షం, ఉపేంద్రబారి, నాగరాజు, భిక్షం, పుల్లయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలో ఎండిపోయిన వరిపొలాలకు ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం అందించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న రేవంత్‌రెడ్డి నేటికీ రుణమాఫీ చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బత్తుల రాజేంద్రప్రసాద్, మర్ల చంద్రారెడ్డి, ముద్దం క్రిష్ణారెడ్డి, కానాల మల్లారెడ్డి, మిర్యాల వెంకటరెడ్డి, దామిడి శ్రీనివాస్, గుణగంటి భిక్షం, తంగెళ్ల రంగారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పంటల నష్టానికి ప్రభుత్వ అసమర్థతే కారణం

పెన్‌పహాడ్ : ప్రభుత్వ అసమర్థత కారణంగానే పంటలు ఎండిపోయాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ అలసత్వం వల్ల మండలంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, ధాన్యానికి రూ. 500బోనస్ హామీలు అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. సాగు నీరు ఉన్నా రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సాగర్ ఎడమ కాల్వ నీటిని వదిలి చెరువులు, కుంటలను నింపాలన్నారు. గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊరుకొండ రాధాకృష్ణ, పాదిల నాగార్జున, మురళీ, కొండా జానకిరాములు, రహెమాన్, రాజేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ విధులపై సిబ్బందికి అవగాహన



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

తుంగతుర్తి : పోలింగ్ విధుల నిర్వహణపై పీఓలు, ఏపీఓలు నిర్లక్ష్యం వహించకుండా ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. ఎన్నికల నిర్వహణపై మంగళవారం మండల కేంద్రంలోని ఆర్పీఆర్పీ గురుకుల పాఠశాలలో పీఓలకు, ఏపీఓలకు నిర్వహించిన రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ఈవీఎంల పనితీరు, ఎన్నికల నియమావళిపై సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మాక్‌పోల్ నిర్వహణ, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్‌ల ఉపయోగంతోపాటు, ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్‌లలో సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని కోరారు. ఎన్నికల నియమావళి, విధులపై మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్లు రమణారెడ్డి, అమీన్‌సింగ్, డిప్యూటీ తహసీల్దార్లు, పీఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి



నూతనకల్ : మాట్లాడుతున్న ఎంపీడీఓ సునీత



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి శ్రీరాములు

నూతనకల్ : వేసవి దృష్ట్యా గ్రామాల్లో ఏర్పడే నీటి ఎద్దడి నివారణ కోసం అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం నిర్వహించి కమిటీల ఎన్నికలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, ఎంఈఓ రాములు నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గుండురావు, పీఆర్ ఏఈ లావణ్య, ఏపీఓ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి శ్రీరాములు అన్నారు. తాగునీటి సమస్యపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో చెడిపోయిన చేతి పంపులను మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఎస్‌ఐ రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ లాలునాయక్, ఎంపీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు ఘన నివాళి



నాగారం : మామిడిపల్లిలో పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తుంగతుర్తిలో..

నాగారం : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మామిడిపల్లిలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నాయకులు ఓరిగంటి వెంకన్నగౌడ్, చిత్తలూరి కృష్ణమూర్తిగౌడ్, గూడా లింగస్వామి, వెంకన్న, కృష్ణ, యాదగిరి, రామకృష్ణ, రాకేష్, మహేష్, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని పాపన్న విగ్రహానికి గౌడ సంఘం నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గౌడ సంఘం నాయకులు గడ్డం ఉప్పలయ్య, రమేష్‌గౌడ్, పులుసు ఉప్పలయ్య, తీగల వెంకన్న, పులుసు వెంకటనారాయణ గౌడ్, గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న, తొట్ల సుధాకర్‌గౌడ్, పాలకుర్తి వీరయ్య, చిర్ర నరేష్, పోడేటి లతీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మద్దిరాల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 2గంటలకు ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సత్యనారాయణ మంగళవారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో ఉమామహేశ్వర మ్యాక్స్ ఆధ్వర్యంలో..



పెన్‌పహాడ్ : మహ్మదాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ



మద్దిరాల : రెడ్డిగూడెంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో మంగళవారం ఉమామహేశ్వర రైతు ఉత్పత్తుల మార్కెటింగ్, శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి మ్యాక్స్‌ల ఆధ్వర్యంలో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, గిర్దావర్ పాటి వెంకట్‌రెడ్డి, దాసరి సోమయ్య, శిగ నసీర్‌గౌడ్, ఎల్లంల కొమిరెల్లి, నిర్వాహకులు నిమ్మల నిరంజన్, గౌని వెంకన్న, బొల్లం సైదులు, సోముల నరేష్, మాదగాని వెంకన్న, వల్లాల రమేష్, బోయపల్లి వీరసోములు, కుంభం సురేష్, జె.రాంప్రసాద్, రైతులు బింగి కృష్ణమూర్తి, జె.సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లు, జలందర్, బాబూరావు, నర్సింగ లింగయ్య, యాదయ్య, మధూకర్, రాంమల్లు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం కొనసాగించాలని వినతి

జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలో కొన్నేళ్లుగా నడిపిస్తున్న పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈ సీజన్‌లో కూడా యధావిధిగా కొనసాగించాలని గ్రామ రైతులు మంగళవారం కలెక్టరేట్, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. ఎలాంటి కారణం లేకుండా కొనుగోలు కేంద్రాన్ని ఎత్తివేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రైతులకు అందుబాటులో ఉండి ఉపయోగకరంగా ఉన్న కేంద్రాన్ని తిరిగి కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు వజ్జె శ్రీనివాస్, దోరేపల్లి వెంకటయ్య, రమావత్ భీముడు, కర్నాటి మురళి, రాములు, నర్సయ్య, పున్నయ్య, వెంకులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

పెన్‌పహాడ్: రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని డీఆర్‌డీఓ మధుసూదన రాజు సూచించారు. మంగళవారం మహ్మదాపురంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అజయ్‌నాయక్, సీసీ చెన్నయ్య, వీఓఏ విజయ, నీరజ, ఇందిరమ్మ, సుమతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : రెడ్డిగూడెం, రామచంద్రాపురం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మైసయ్య, సీసీలు రమేష్, నాగార్జునరెడ్డి, వీబీకేలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ.. నగదు పట్టివేత



నాగారంలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు



మద్దిరాల : కుంటపల్లి చెక్‌పోస్టు వద్ద..

నాగారం : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నాగారంలోని సూర్యాపేట–జనగామ 365 జాతీయ రహదారిపై పోలీసులు మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. టాటాఏస్ వాహనంలో ఎలాంటి ఆధారాలు లేని రూ.1లక్ష నగదు పట్టుబడినట్లు ఎస్‌ఐ పి.వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఆ నగదును సీజ్ చేసి ఎఫ్‌ఎస్టీ బృందానికి అప్పగించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ప్రజలు రూ.50వేలకు మించి నగదును తీసుకెళ్లరాదని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎల్లయ్య, వీరునాయక్, రమణ పాల్గొన్నారు.

మద్దిరాల : కుంటపల్లిలో చెక్‌పోస్టు వద్ద మంగళవారం పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. అదే విధంగా ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులను సైతం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడారు. రూ.50వేలకు పైన నగదును తీసుకెళ్తున్నట్లయితే తగిన ఆధారాలను చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ మధు నాయుడు, ఎఫ్‌ఎస్‌టీ టీం సభ్యులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత

పెన్‌పహాడ్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అనంతారం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు మంగళవారం వాహనాల తని ఖీలు నిర్వహించారు. ఎస్‌ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి మిర్యాలగూడెం వెళ్తున్న కారులో ఆధారాలు లేకుండా రూ. 50వేల నగదును తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రెండు టిప్పర్‌లు సీజ్

మహ్మదాపురం గ్రామం నుంచి సూర్యాపేటకు అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్‌లను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ రవీందర్ తెలిపారు.

పాఠశాలల్లో అభివృద్ధి పనులపై సమీక్ష

పెన్‌పహాడ్ : అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాలల కమిటీ చైర్మన్‌లకు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ వర్క్‌షాపులో 32 పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. వాటిలో మొదటి విడతగా ఐదు పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా గుర్తించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 15లోగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసి.. వెంటనే పనులు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులు, కమిటీ చైర్మన్‌ల సమక్షంలో ఈ పనులు జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, పీఆర్ఏఈ కిరణ్‌కుమార్, ఏపీఎం అజయ్‌నాయక్ పాల్గొన్నారు.

చివ్వెంల : గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాలల హెచ్‌ఎంలు, వీఓ అధ్యక్షులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. సంబంధిత గ్రామాల వీఓ అధ్యక్షులు, హెచ్‌ఎంతో కలిసి జాయింట్ బ్యాంకు అకౌంట్ తియాలని, ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి మంజూరు చేసిన నిధులను సక్రమంగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, నోడల్ అధికారి రేణుక, ఆర్‌అండ్‌బీ ఏఈ యుగేందర్, ఏపీఎం రాంబాబు పాల్గొన్నారు.

జాతరలో వ్యాపార సముదాయాలకు నేడు వేలం

చివ్వెంల : మండల పరిధిలోని పులితండాలో ఈ నెల 25, 26 తేదీల్లో శ్రీ చాంపులాల్ స్వామి జాతర నేపథ్యంలో జాతర వద్ద వ్యాపార సముదాయాల ఏర్పాటుకు బుధవారం వేలంపాట నిర్వహించనున్నట్లు గ్రామ ప్రత్యేకాధికారి రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్రవంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలనీలాల సేకరణ, మిఠాయిలు, వరిపేలాలు, కొబ్బరికాయల విక్రయాలకు వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఏదేని జాతీయ బ్యాంకు నుంచి డీడీ తీయాలని సూచించారు. తలనీలాలు, మిఠాయిలకు రూ.20 వేలు, వరిపేలాలు, కొబ్బరి కాయలకు రూ.10 వేల చొప్పున పంచాయతీ కార్యదర్శి పేరు మీద డీడీ తీయాలని తెలిపారు.

ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మద్దిరాలలో మాట్లాడుతున్న అధికారి



తిరుమలగిరిలో మాట్లాడుతున్న వైద్యాధికారి

మద్దిరాల : ఎండల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశడే కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ప్రజలు ఎండల్లో ప్రయాణించకూడదని, తప్పనిసరి అయితే తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గ్రామాల్లోని ఆశకార్యకర్తలు ఎప్పటికప్పుడు గమనిస్తూ తమ సేవలను ప్రజలకు అందించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఏపీఓ గుండు వెంకన్న, మండల వైద్యాధికారి నగేష్, ఫర్మానాయక్, కిరణ్, ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

వడదెబ్బ పట్ల జాగ్రత్తలపై అవగాహన

తిరుమలగిరి : ఎండలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మల్లెల వందన మాట్లాడారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రజలకు వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి గ్రామంలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి, వైద్యసిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

కూలీలకు వేతనాలు చెల్లించాలి

మునగాల : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీ లకు వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు కోరారు. మంగళవారం మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఆయన సందర్శించి కూలీలనుద్దేశించి మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజుకు రూ. 600 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. చేసి న పనికి వారం రోజుల్లో డబ్బులు చెల్లించాలని కోరారు. ఎండ తీవ్రంగా ఉన్నందున కూలీలకు పని ప్రదేశంలో టెంట్ సౌకర్యంతో పాటు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం మేట్లు వెంకన్న, తిమ్మారెడ్డి సైదిరెడ్డి, నరేందర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.